Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 262 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 31 - 5 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## బహుముఖ ప్రజ్ఞాశాలి – సర్వీసు రూల్స్‌పై అపార అనుభవం ఆయన సొంతం

### - సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్






**విజయవాడ, (రాజధాని వార్తలు):** సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలు అందించిన పి. కిరణ్ కుమార్ శాఖకు ఒక ఆదర్శమని డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ అన్నారు. శుక్రవారం విజయవాడ ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు పి.కిరణ్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమానికి సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ... 33 ఏళ్లపాటు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖలో ఆయన పదవీ విరమణ సందర్భంగా శాఖ తరఫున ఘనంగా సత్కరించారు. ఒకే సమయంలో విభిన్న విభాగాల బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేవారని ఆయన తెలిపారు. అవుట్‌డోర్ పబ్లిసిటీ, అడ్మినిస్ట్రేషన్, ఢిల్లీ విభాగాలు, ఫోటోగ్రఫీ, క్యాబినెట్ మీటింగ్ బ్రీఫింగ్స్, రిపబ్లిక్ డే శకటాల రూపకల్పనతో పాటు అసోసియేషన్ బాధ్యతలను కూడా ఆయన ఏకకాలంలో విజయవంతంగా నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. శాఖకు సంబంధించిన ప్రతి జీవో, రూల్స్ పూర్తి హిస్టరీని ఆయన వేళ్లపై ఉంచుకునేవారన్నారు. అనేక చట్టాలు, నిబంధనల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని, నిబంధనలపై ఆయనకున్న పట్టు శాఖకు ఎంతో మేలు చేసిందని కొనియాడారు. 2023 తో పోలిస్తే, ఆ తర్వాత జరిగిన అతిపెద్ద 'పార్టనర్‌షిప్ సమ్మిట్' అని, మీడియా మేనేజ్‌మెంట్, కవరేజ్ బాధ్యతలను ఎలాంటి లోపాలు లేకుండా కిరణ్ కుమార్ విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా నిలబెట్టడంలో ఈ సమ్మిట్ విజయం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశ రాజధాని వేదికగా ఎంతో ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ 'ఏటికొప్పాక' శకటం డిజైన్, ప్రదర్శన వెనుక కిరణ్ కుమార్ నిరంతర శ్రమ, సృజనాత్మకత దాగి ఉన్నాయని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీస్‌లో ఉంటూనే ఆయన నిరంతరం కొత్త విషయాలను నేర్చుకునేందుకు ఆసక్తి చూపేవారన్నారు. అందులో భాగంగానే లా, క్రిమినాలజీ వంటి మరెన్నో కోర్సులు చేస్తూ నిరంతరం తన నైపుణ్యాలను అప్‌స్కిల్లింగ్ చేసుకున్నారని డైరెక్టర్ గుర్తు చేశారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కుటుంబం కంటే పనికే మొదటి ప్రాధాన్యత ఇచ్చి, శాఖ ఉన్నతి కోసం ఆయన నిరంతరం శ్రమించారన్నారు. 33 ఏళ్లపాటు ఆయన అందించిన అద్భుతమైన సేవలు శాఖ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. కిరణ్ కుమార్‌లోని సినియారిటీ, సిన్సియారిటీని, మల్టీ టాస్కింగ్ నైపుణ్యాలను శాఖలోని యువ సిబ్బంది అందరూ అలవర్చుకోవాలని డైరెక్టర్ పిలుపునిచ్చారు. అధికారిక బాధ్యతల నుండి విరమణ పొందుతున్న ఆయన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె. ఎస్ విశ్వనాథన్ తెలియజేశారు. పదవీ విరమణ చేస్తున్న అదనపు సంచాలకులు (ఇంచార్జి) పోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ... డెడికేషన్, డివోషన్, డిటర్మినేషన్ అనే త్రీడీ సూత్రాలతోనే తాను పనిచేశానని, పీఆర్వోలకు జర్నలిజం పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. బోధన, చట్టంపై ఆసక్తి ఉన్నా, అనుకోకుండా జర్నలిజం పూర్తి చేసి ఈ శాఖలోకి వచ్చానని.. ఇక్కడ పనిచేయడం వల్లే నలుగురు రాష్ట్రపతులు, ముగ్గురు ప్రధానమంత్రులను కలిసే అరుదైన అవకాశం దక్కిందని గుర్తు చేసుకున్నారు. పుట్టపర్తి వేడుకలు, పుష్కరాల వంటి సమయాల్లో వివిధ ప్రణాళికలతో ట్రాఫిక్, మీడియా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు వివరించారు. వైఎస్సార్ హయాంలో కేజీ బేసిన్ కేసు కోసం తన సేవలను ప్రత్యేకంగా ఉపయోగించుకున్నారన్నారు. విధి నిర్వహణలో నిరంతరం నిమగ్నమవ్వడం వల్ల కుటుంబానికి సమయం ఇవ్వలేకపోయానని, తండ్రిని కూడా కోల్పోవాల్సి వచ్చిందని భావోద్వేగానికి లోనయ్యారు. తన విజయాలన్నీ టీమ్ వర్క్ వల్లే సాధ్యమయ్యాయన్నారు. శాఖలో 'పాసింగ్ క్లౌడ్' లా కాకుండా, వెళ్ళిన ప్రతి చోటా చెరగని ముద్ర వేసే 'రైనీ క్లౌడ్'లా ఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఈ వింగ్‌ను నడపడానికి అందిపుచ్చుకునేలా ఉత్తమమైన వారు శాఖలో ఉన్నారన్నారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసినవారిలో జాయింట్ డైరెక్టర్లు ఐ.సూర్యచంద్రరావు, సీఐఈ ఓ.మధుసూధన, ఆర్ఐఈ కృష్ణా రెడ్డి, డాక్టర్ టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేశ్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, పి. రాజశేఖర్, డాక్టర్ కె.తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, గణాంక విభాగం ఏవో పి.సుదర్శనరావు, జేఏవో ఎమ్.నాగరాజు, సీనియర్ పాత్రికేయులు, వివిధ జర్నలిస్ట్ సంఘాలు, పలువురు పబ్లిషర్స్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందనలు తెలిపారు.

## పంపింగ్ స్టేషన్ వద్ద అడ్డుకట్టను తొలగించండి


### - ఇంజినీరింగ్ అధికారులకు ఏడీసీ సీఎండీ ఆదేశాలు

**విజయవాడ, (రాజధాని వార్తలు):** కృష్ణానదిలోని నీటి ప్రవాహం స్లూయిజ్ గేట్ల లీకేజీ ద్వారా కొండవీటివాగులోనికి వెళ్లకుండా ఉండవల్లి పంపింగ్ స్టేషన్ వద్ద వేసిన అడ్డుకట్టను తక్షణం తొలగించాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ డి.లక్ష్మీపార్థసారథి వారు ఏడీసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పంపింగ్ స్టేషన్‌కు మరమతులు చేసే క్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు కొండవీటివాగులో నీరు ఇన్‌టేక్ పాండ్ లో కలవకుండా అడ్డుకట్ట వేశారు. దీంతో నీటిపారుదల హెడ్ రెగ్యులేటర్‌లో లీక్ మరియు నీటిపారుదల కోసం ఏర్పడిన కట్ట కారణంగా, కృష్ణా నది నుండి పెనుమాక రిజర్వాయర్‌కు నీటి ప్రవాహం ఎదురు ప్రవహించడం జరిగింది. శనివారం ఆమె ఏడీసీ ఇంజినీరింగ్ అధికారులతో పంపింగ్ స్టేషన్ ప్రాంతాన్ని పరిశీలించారు. కొండవీటివాగు నీటి ప్రవాహం ఉండవల్లి పంపింగ్ స్టేషన్ వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇక్కడ నీటిపారుదల శాఖ అధికారులు అడ్డుకట్ట వేయటం చేత కృష్ణానదిలో నీరు వెనక్కి వచ్చి పెనుమాకలో అభివృద్ధి పనులలో ఉన్న రిజర్వాయర్‌లోనికి వచ్చి నిలిచిందని ఏడీసీ ఛీఫ్ ఇంజినీరు బి.నరసింహమూర్తి సీఎండీ వారికి వివరించారు. ఈ అడ్డుకట్ట వేయటం ద్వారా బకింగ్‌హాం కెనాల్‌లో వెళ్లాల్సిన కొండవీటివాగు నీరు సైతం నిలిచిపోయి ఈ పరిస్థితికి దారితీసిందని నివేదించారు. దీనిపై స్పందించిన సీఎండీ వారు వెంటనే నీటిపారుదల శాఖ



అధికారులతో మాట్లాడి తక్షణమే అడ్డుకట్టను తొలగించాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీచేశారు. అనంతరం పెనుమాక రిజర్వాయర్‌కు చేరిన కృష్ణా నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున రాజధాని అమరావతి గుండా ప్రవహిస్తున్న కొండవీటివాగు, పాలవాగుల మధ్య నిర్మిస్తున్న రహదార్ల వంతెనల వద్ద నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

పాలవాగు ప్రారంభమయ్యే రాయపూడి వద్ద ఉన్న డైవర్షన్ ఛానెల్‌ను మరింత లోతుగా తవ్వకం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ ఛీఫ్ ఇంజినీర్లు ఆర్.గోపాలకృష్ణారెడ్డి, సీహెచ్. ధనుంజయ, ఎస్ఈ రామమోహనరావు, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.







# వాకర్స్ సౌకర్యార్థం వాకర్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 12 నూతన బెంచీలు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** 203 డిస్ట్రిక్ట్ గవర్నర్ అఫిషియల్ విజిట్ వీఆర్ సి గ్రౌండ్ వాకర్స్ లాఫింగ్ క్లబ్ శుక్రవారం ఉదయం వి ఆర్ సి గ్రౌండ్‌నందు విఆర్సి వాకర్స్ సౌకర్యార్థం వాకర్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 12 నూతన బెంచీలను వాకర్స్ గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా గవర్నర్ చేతుల మీదుగా చెట్టు నాటు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా బలరామయ్య నాయుడు మాట్లాడుతూ లాఫింగ్ క్లబ్ కొత్తగా ఏర్పాటు చేయబడిన మంచి కార్యక్రమాలతో ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. పది బెంచీలు స్పాన్సర్ చేసిన సిసిరత్నం కన్వెన్షన్ హాల్ అధిపతి సిసి రత్నంని మరియు రెండు బెంచీలు స్పాన్సర్ చేసిన రఘు ఆచారి, గుర్రం వెంకటేశ్వర్లుని వాకర్స్ గవర్నర్ అభినందించడం జరిగినది. లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు మరియు సెక్రెటరీ బండారు సుబ్బారెడ్డి, షేక్ రియాజ్ అహమ్మద్‌లు మాట్లాడుతూ నెల్లూరు పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి పథంలో నడుపుతున్న మంత్రి వర్యులు పొంగూరు నారాయణని విఆర్సి గ్రౌండ్ నందు జిమ్ము వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేసి ఉదయం వాకింగ్‌నకు వచ్చేటటువంటి మహిళలకు వాషింగ్ రూమ్ ఏర్పాటు చేయవలసిందిగా అర్థించడం జరిగింది. క్లబ్ అధ్యక్షుడు బండారు సుబ్బారెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ 2022ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, క్లబ్ గౌరవాధ్యక్షులు షేక్ నన్నేసాహెబ్, కార్యదర్శి షేక్ రియాజ్ అహ్మద్, సహాధ్యక్షులు రఘు ఆచారి, గుర్రం వెంకటేశ్వర్లు, సిసిరత్నం, ఆర్ వెంకటేశ్వరరావు, కె.విజయ్ కుమార్, జి రమణారెడ్డి, జీ. ఎన్. ప్రసాద్, నలిని మోహన్, శివబాల సుబ్బారావు, షేక్ ఆజాద్ జాకీర్ మరియు పెద్ద ఎత్తున వాకర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ఎన్.టి.ఆర్. స్ఫూర్తి అవార్డు ప్రదానోత్సవం







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** హిందూ దేవుళ్ళను తెరపై సాక్షాత్కారం చేసి ప్రేక్షకుల గుండెల్లో కొలువైన నందమూరి తారక రామారావు మహానటుడని తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయ గానసభనందు ఎన్.టి.ఆర్. 103వ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై కవిసమ్మేళనం, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలతో ఘనంగా జరిగింది.

ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం ఎన్.టి.ఆర్. స్ఫూర్తి అవార్డు గ్రహీతలు వింజం వెంకట నారాయణ, శ్రీలతా ధావన్, దుబ్బా భాస్కర్ రావు, డాక్టర్ బలిజేపల్లి నాగరత్నం, డాక్టర్ నన్నపురాజు విజయశ్రీ, డాక్టర్ చీదరాల చెన్నయ్య, ప్రమోద్ కుమార్, అంకూరి శివకుమార్‌లను అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో సేవారత్న వడ్లకొండ వెంకట్రావు, డాక్టర్ మేడిది వెంకటేశ్వర రావు, లయన్ నిర్మలా ప్రభాకర్, అందే శ్రీనివాసులు, డాక్టర్ రాధ కుసుమ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, సాంబశివరావు, అంజలి నాట్యాలయం నిర్వాహకులు హంస వేణి, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఆశీస్సులు అందుకున్న గిరిధర్ రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులను అందుకున్న కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. గిరిధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు స్వయంగా నారా లోకేష్ కేక్ తినిపించారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా నారా లోకేష్‌కు గిరిధర్ రెడ్డి వివరించారు.

# "పల్లె వీక్షణ" కార్యక్రమంలో భాగంగా సైదాపురం మండలం కొమ్మిపాడు గ్రామంలో కలెక్టర్ హిమాన్షు శుక్ల విస్తృత పర్యటన






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శుక్రవారం ఉదయం నుంచి జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి కొమ్మిపాడు గ్రామంలో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామ శివారులో ఉపాధి హామీ పనుల వద్దకు నేరుగా వెళ్లి పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో మమేకమై వారి అభ్యసన సామర్ధ్యాలను స్వయంగా తెలుసుకున్న కలెక్టర్, ఎమ్మెల్యే రైతు సేవా కేంద్రంలో నిమ్మ రైతులతో సమావేశమైన కలెక్టర్, ఎమ్మెల్యే రామకృష్ణ గ్రామంలో పర్యటిస్తూ ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి గ్రామసభ నిర్వహించిన కలెక్టర్, ఎమ్మెల్యే.

# సూపర్ స్టార్ కృష్ణ 85వ జయంతి సందర్భంగా 3వ రోజు హుస్సేన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని కొత్త హాల్ సెంటర్ వద్ద సూపర్ స్టార్ కృష్ణ అభిమాని హుస్సేన్ ఆధ్వర్యంలో 3వరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది ఈ కార్యక్రమానికి మజ్జిగ ధాతగా బట్టేపాటి నరేందర్ రెడ్డి వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత్తా నట శేఖర్ సూపర్ స్టార్ కృష్ణ 85వ జయంతిని పురస్కరించుకొని కొత్త హాల్ సెంటర్ వద్ద అభిమానులు ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి ఎండలతో అలసిపోతున్న ప్రజలకు చల్లని మజ్జిగ అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు హుస్సేన్ భాయ్‌కి అభినందనలు తెలియజేశారు. సూపర్ స్టార్ కృష్ణ సేవా స్ఫూర్తితో మే ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా ఎన్నో చేయాలని హుస్సేన్ భాయ్‌ని అభినందించారు. అధిక సంఖ్యలో కృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# ఇది కదా అభిమానం...ఘనంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- అధికారంలో లేని 16 నెలలు చిందించిన ప్రతి చెమటచుక్క కష్టం ప్రతి కార్యకర్తకు తెలుసు - రూరల్ నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన నేతలు, కార్యకర్తలు**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా రూరల్ పరిధిలోని 26 డివిజన్లో 18 గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, నేతలు కార్యకర్తలు తరలివచ్చారు. తమ అభిమాన నేతపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. డివిజన్ స్థాయిలో నేతలు పుష్పగుచ్చాలు, శాలువాలు అందించగా, సామాన్య కార్యకర్తలు గ్రామీణ ప్రాంత ప్రజలు తమకు అందుబాటులో ఉన్న చిన్న పండో చేతిలో పట్టుకొని తన అభిమాన నేతకు అందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 16 నెలలు అధికారంలో లేకపోయినా ఎంతోమంది అప్పటి అధికార పార్టీ నేతలు పరిహాసం చేసిన నమ్మిన అన్న కోసం నేతలు, క్యాడర్‌ను కాపాడుకుంటూ ఒట్టి చేత్తో నెల్లూరు రూరల్ ఫలితాన్ని శాసించడంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పడిన ప్రతి చెమట చుక్కను కార్యకర్తలు గుర్తు పెట్టుకొని తరలి వచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# పల్లె వీక్షణతో గ్రామ సమస్యలకు సత్వర పరిష్కారం

### - కొమ్మిపాడులో కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పర్యటన

**సైదాపురం, (రాజధాని వార్తలు):** వారంలో ఒకరోజు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఒక గ్రామానికి వచ్చి, ఆ గ్రామస్తుల సమస్యలను నేరుగా పరిశీలించి సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా జిల్లాలో "పల్లె వీక్షణ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం సైదాపురం మం డలం కొమ్మిపాడు గ్రామంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణతో కలిసి కలెక్టర్ పల్లె వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఉపాధి హామీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. సమీపంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీ లించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మమేకమై వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్రంలో నిమ్మ రైతులతో కలెక్టర్ మమేకమయ్యారు. నిమ్మ సాగు విధానం, మార్కెటింగ్, లాభాలపై ఆరా తీశారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి గ్రామంలో నిమ్మ, మామిడి సాగు వివరాలను కలెక్టర్‌కు వివరించారు. గత ఏడాది ప్రయోగాత్మకంగా చేపట్టిన సాంకేతిక విజ్ఞానంతో నిమ్మ సాగులో మెరుగైన ఫలితాలు వచ్చాయని, ఇదే విధానాన్ని రైతులందరూ అవలంబించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పీఎండీఎస్ విత్తనాలను ఎమ్మెల్యే, కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించి రోగులకు అందు తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. గ్రామ ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

**గ్రామస్తులతో ముఖాముఖి... అర్జీల స్వీకరణ**

అనంతరం జిల్లాస్థాయి అధికారులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే





గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి పలు అర్జీలు స్వీకరించారు. అందిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు తెలిపిన ప్రతి సమస్యను క్షుణ్ణంగా ఆలకించిన కలెక్టర్, ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మీడియాతో మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నూటికి నూరు శాతం సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులందరికీ అందేలా పర్యవేక్షించడమే "పల్లె వీక్షణ" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సంతృప్తి స్థాయిని స్వయంగా తెలుసుకుని, ఎక్కడైనా లోపాలు ఉంటే చక్కదిద్దేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ గ్రామంలో రైతులు ప్రధానంగా నిమ్మ పంటపై ఆధారపడి ఉన్నారని, ఇది వర్షాధార గ్రామమని తెలిపారు. జలధార కార్యక్రమం ద్వారా గ్రామంలో జలవనరుల అభివృద్ధికి అనేక పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామ పర్యటనలో అంగన్వాడీ కేంద్రం వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణం, ఓహెచ్ఆర్ ట్యాంక్ నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణ పైప్‌లైన్ నిర్మాణానికి అవసరమైన రూ. 2.60 లక్షలను తక్షణమే మంజూరు చేశారని, సిమెంట్ రోడ్డు నిర్మాణానికీ ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు చర్యలు ప్రారంభించారని చెప్పారు. గ్రామంలో సుమారు 80కి పైగా అర్జీలు అందాయని, కొన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించామని, మరికొన్నింటికి నెలరోజుల్లో పరిష్కార మార్గం చూపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఒక గ్రామానికి సుమారు 30 శాఖల అధికార యంత్రాంగం నేరుగా వచ్చి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

**రెండు సంవత్సరాల్లో రూ.136 కోట్ల అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే రామకృష్ణ**

వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించే సరికొత్త కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత పరిపాలనకు, ప్రస్తుతం జరుగుతున్న పరిపాలనకు తేడాను ప్రజలు గమనించాలని సూచించారు. సైదాపురం మండలంలో గత రెండేళ్లలో రూ. 136 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామని, కొమ్మిపాడు గ్రామంలోనే రూ. 3.42 కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి అండగా నిలిచామని, మండలంలో ఇప్పటివరకు రూ. 1.10 కోట్ల చెక్కులు అందించినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పల్లె వీక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సైదాపురం మండలంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనూష, డీపీఓ వసుమతి, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకు మారి, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, డీఎం అండ్ హెచ్‌వో సుజాత, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్రన్, డీసీవో గుర్రప్ప, ఏపీఎంఐపీ పీడీ పద్మలత, ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి, తహసీల్దార్ సుభద్ర, వివిధ శాఖల అధికారులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కోటి 14 లక్షల విలువ గల 570 పోగొట్టుకున్న సెల్ ఫోన్లను చేధించి బాధితులకు అందజేసిన యస్.పి. అజిత వేజెండ్ల

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజలకు మరింత చేరువ కావడమే పోలీస్ శాఖ లక్ష్యం. నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో పోగొట్టుకున్న మరియు చోరీకి గురైన రూ. 1 కోటి 14 లక్షల విలువ గల 570 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు జిల్లా యస్.పి. స్వయంగా అందజేశారు. ఇప్పటి వరకు 9 విడతలలో మొత్తం 5010 మొబైల్ ఫోన్లను (సుమారు రూ. 10 కోట్ల విలువ) రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు వెల్లడి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన CEIR (Central Equipment Identity Register) పోర్టల్ అనేది ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తూ సమర్థవంతంగా పని చేస్తోంది. రాబోయే రోజుల్లో కూడా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి 100% మొబైల్ ఫోన్లను రికవరీ చేసే దిశగా కృషి చేయాలని సూచనలు. ఇతర జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాలలో ఉన్న మొబైల్ ఫోన్లను కూడా సంబంధిత పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకొని బాధితులకు తిరిగి అందిస్తున్నాము. ప్రస్తుతం ప్రతి వ్యక్తి జీవితంలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక సాధనంగా మారింది. వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ సేవలు, విద్య, ఉద్యోగాలు, వ్యాపార కార్యకలాపాలు అన్నీ మొబైల్ ఫోన్ ద్వారానే జరుగుతున్నాయి. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతారని, అలాంటి ప్రతి బాధితుడికి అండగా నిలవడమే మా లక్ష్యం.







జిల్లా సైబర్ క్రైమ్ బృందం మరియు స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను విజయవంతంగా ట్రేస్ చేసి రికవరీ చేస్తున్నాము. మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించినా CEIR ద్వారా ఫిర్యాదు నమోదు విధానం: CEIR పోర్టల్ (https://www.ceir.gov.in) ద్వారా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన సందర్భంలో ఆన్లైన్లో స్వయంగా ఫిర్యాదు నమోదు చేయవచ్చు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. అందుకు కావాల్సిన సమాచారం: మొబైల్ ఫోన్ IMEI నంబర్, మొబైల్ కొనుగోలు బిల్ లేదా బాక్స్, ఆధార్ లేదా గుర్తింపు కార్డు, కంప్లైంట్ కాపీ, కొత్త మొబైల్ నంబర్ (ఓటిపి కోసం) ఉన్న ఎడల CEIR పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చు. తద్వారా మీ ఫోన్ బ్లాక్ అవుతుంది. మొబైల్ పోగొట్టుకున్నడు మీ సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. మొబైల్ మరియు PhonePe, Google Pay, Paytm వంటి యాప్‌లకు బలమైన పాస్‌వర్డ్లు ఉపయోగించాలి. మొబైల్ షాప్ నిర్వాహకులు సరైన ఆధారాలు లేకుండా లాక్ ఓపెన్ చేయరాదు.

**ప్రజలకు సూచనలు:**

మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే CEIR పోర్టల్‌లో ఫిర్యాదు చేయకపోతే, అదే ఫోన్ సైబర్ నేరాలకు వినియోగించే ప్రమాదం ఉంది. మీ ఫోన్ యొక్క IMEI నంబర్, బిల్, మొబైల్ బాక్స్ వివరాలను భద్రంగా ఉంచుకోవాలి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రదేశాలలో మోసపూరితంగా తక్కువ ధరలకు మొబైల్ ఫోన్లు అమ్మే వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. బిల్లు లేకుండా మొబైల్ ఫోన్ అమ్ముతామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దు. సెల్ ఫోన్ దుకాణాల నిర్వాహకులు సరైన ఆధారాలు లేకుండా సెకండ్ హ్యాండ్ ఫోన్లను కొనుగోలు చేయరాదు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మొబైల్ విక్రయాలపై సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100 / 112 కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధ్యతాయుతంగా రికవరీ చేసి బాధితులకు అందించడంలో ప్రతిభ కనబరించిన అందరూ SHO లు, సైబర్ విభాగం సీఐ యం.పూర్ణ చంద్రరావు, డిసిఆర్‌బి సిఐ రామారావు మరియు సైబర్ & సోషల్ మీడియా బృందానికి అభినందనలు. సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం కలిగిన పోలీస్ అధికారులు, సిబ్బందితో సీఐ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందం పని చేస్తోంది. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో జిల్లా పోలీస్ శాఖకు మరియు జిల్లా ఎస్పీకి బాధితులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## 4వ డివిజన్‌లో 'నారాయణ నేత్రజ్యోతి, దంత సురక్ష' ఉచిత వైద్య శిబిరం.. ప్రజల అపూర్వ స్పందన

### - పేద ప్రజల చెంతకే కార్పొరేట్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి, రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తన సొంత నిధులతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'నారాయణ నేత్రజ్యోతి' మరియు 'నారాయణ దంత సురక్ష' ఉచిత వైద్య శిబిరం ప్రస్తుతం నగరంలోని 4వ డివిజన్, జాకీర్ హుస్సేన్ నగర్ న్యూ కాలనీ వద్ద అత్యంత విజయవంతంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంపై నగర అధ్యక్షుడు మామిడాల మధు వైద్యాధికారిని సుధా మాట్లాడుతూ, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను రూపాయి ఖర్చు లేకుండా వారి చెంతకే తీసుకువచ్చిన నారాయణ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానిక ప్రజలు మరియు వృద్ధులు ఈ సువర్ణ అవకాశాన్ని అద్భుతంగా సద్వినియోగం చేసుకుంటున్నారని కొనియాడారు. మార్చి 8న ప్రారంభమైన ఈ పథకాల ద్వారా ఇప్పటివరకు 7,600 మందికి పైగా ఉచిత పరీక్షలు నిర్వహించి, 4,700 మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశామని వెల్లడించారు. ఈ శిబిరం ప్రత్యేకత ఏంటంటే.. కేవలం కంటి పరీక్షలు చేయడమే కాకుండా, ఆపరేషన్ అవసరమైన రోగులను నారాయణ సొంత రవాణా వాహనాలలో ఉచితంగా హాస్పిటల్‌కు తరలించి, అక్కడ ఆపరేషన్, మందులు మరియు ఆపరేషన్ తర్వాతి చికిత్సను కూడా పూర్తిగా ఉచితంగా అందించి, తిరిగి వారి ఇళ్లకు సురక్షితంగా చేరుస్తున్నారు. ముఖ్యంగా నీటికాసులు, డయాబెటిక్ రెటినోపతీ వంటి వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి అంధత్వాన్ని నివారించడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో నాల్గవ డివిజన్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్‌లు మాల్యాద్రి, సుమన్, మరియు సభ్యులు షఫీ, శేషమ్మ, నిర్మల, సంపూర్ణ, సత్యవతి, స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిధర్ రెడ్డి పైన యువ నేతలకు ఆత్మీయ అభిమానం

### - భారీ గజమాలతో సత్కారం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేశారు.




# మహానాడులో నెల్లూరు ఫస్ట్

### - 1,76,542 మంది ప్రతినిధుల హాజరు - నెల్లూరు జిల్లా టీడీపీ పార్లమెంట్, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి

**కోవూరు, (రాజధాని వార్తలు):** మంగళగిరిలో రెండు రోజులు పాటు జరిగిన మహానాడు కార్యక్రమంలో భాగంగా నెల్లూరు పార్లమెంట్ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన మొదటి 10 క్లస్టర్లలో ఐదు క్లస్టర్లు నెల్లూరు పార్లమెంట్ నుండే నమోదు అయిందని టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వర్చువల్‌గా జరిగిన మహానాడులో నెల్లూరు పార్లమెంట్‌ను అగ్రస్థానంలో నిలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. చట్టం అయిన కాకపోయినా వచ్చే ఎన్నికల్లో మహిళలకు చట్ట సభలలో 33 శాతం సీట్లు కేటాయిస్తామని చరిత్రాత్మక తీర్మానం చేసిన మహానాడు వేదిక పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన లోకేష్‌కి ఈ తీర్మానాన్ని ఆమోదించిన చంద్రబాబుకి ధన్యవాదాలు చెప్పారు. నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం మే నెల 27, 28, 29 తేదీల్లో మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం మహానాడును నెల్లూరులో నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించడం, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఇంధన పొదుపు పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునివ్వడం దానికి అనుగుణంగా నెల్లూరులో జరగవలసిన మహానాడును రద్దు చేసి హైబ్రిడ్ విధానంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహించిందని చెప్పారు. నిన్న, మొన్న హైబ్రిడ్ విధానంలో వర్చువల్‌గా జరిగిన మహానాడులో 17 లక్షల మంది ప్రతినిధులు పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్త చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ మహానాడులో రెండు రోజులలో నెల్లూరు పార్లమెంట్ నుండి 1,76,542 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతినిధుల హాజరులో రాష్ట్రంలోనే



నెల్లూరు పార్లమెంట్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు అదేవిధంగా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన మొట్టమొదటి 10 క్లస్టర్లులో 5 క్లస్టర్లు నెల్లూరు పార్లమెంట్ నుండే ఉన్నాయని చెప్పారు. నెల్లూరు జరగవలసిన మహానాడు రద్దు ఆయనా వర్చువల్‌గా జరిగిన మహానాడులో నెల్లూరు పార్లమెంట్‌ను మొట్టమొదటి స్థానంలో నిలవడం సంతోషదాయకం అని చేజర్ల అన్నారు. అదేవిధంగా నిన్న, మొన్న జరిగిన మహానాడులో రాష్ట్రానికి చెందిన అనేక అంశాలను చర్చించి తీర్మానాలు చేయడం జరిగింది. పార్లమెంట్‌లో చట్టం అయినా, కాకపోయినా చట్టసభలలో మహిళకు తెలుగుదేశం పార్టీ 33 శాతం సీట్లు కేటాయిస్తామని నారా లోకేష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, నారా చంద్రబాబు నాయుడు ఆ తీర్మానాన్ని అనుమతించి ఆమోదించారు. ఇది ఒక చరిత్రాత్మక తీర్మానం. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లను స్వర్గీయ నందమూరి తారక రామారావు కల్పించారు.

# సంపాదకీయం

## జీవన రేఖకు రక్షణ : ఆంధ్రప్రదేశ్ తాగునీటి భవిష్యత్తుకు ఒక వ్యూహం

డిసెంబర్ 2028 నాటికి ప్రతి ఇంటికీ పైపుల ద్వారా సురక్షితమైన నీటిని అందించాలనే లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మధ్య జరిగిన 'జల్ జీవన్ మిషన్ 2.0' అవగాహనా ఒప్పందం ఒక అభినందనీయమైన అడుగు. 5.3 కోట్ల జనాభా ఉన్న మన రాష్ట్రానికి ఇలాంటి ప్రతిష్టాత్మకమైన ఆశయమే అవసరం. అయితే, ఈ సంకల్పం క్షేత్రస్థాయిలో నిజమవ్వాలంటే కేవలం పైప్‌లైన్లు వేయడమే కాకుండా, అంతకు మించిన ప్రణాళికలు అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం నీటి నిర్వహణలో ఒక క్లిష్టమైన దశలో ఉంది. కృష్ణా, గోదావరి వంటి జీవనదులు ఉన్నప్పటికీ, రాష్ట్రంలో చాలా చోట్ల నీటి ఎద్దడి, భూగర్భ జలాలు అడుగంటిపోవడం, నీటి కాలుష్యం వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. మన తాగునీటిని రక్షించుకోవడం అనేది కేవలం ఒక ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు; అది మన ప్రజల ఆరోగ్యం, పర్యావరణానికి సంబంధించిన మనుగడ ప్రశ్న. కాబట్టి, మనం నీటిని కేవలం "వాడుకోవడం" అనే ఆలోచన నుండి "నీటిని రక్షించుకోవడం" అనే బాధ్యతాయుతమైన విధానం వైపు అడుగులు వేయాలి. మనం వాడుకునే నీటి వనరు బాగుంటేనే, మన ఇంటి నల్లాలో వచ్చే నీరు బాగుంటుంది. ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట, తిరువూరు వంటి మెట్ట ప్రాంతాలలో నదులు పక్కనే ఉన్నా తాగు నీటి కొరత ఇంకా వేధిస్తూనే ఉంది. మరోవైపు, తీరప్రాంత జిల్లాల్లో ఉప్పునీటి సమస్య, రాయలసీమ ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ కాలుష్యం ఎక్కువగా ఉన్నాయి. నీటిని మితిమీరి తోడేయడాన్ని అరికట్టడానికి, పారిశ్రామిక వ్యర్థాలు నదులలో కలవకుండా చూడటానికి ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్ల చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి. అలాగే, భూగర్భ జలాలను పెంచడానికి విస్తృతంగా వర్షపు నీటి నిల్వ పద్ధతులను మరియు జలసంరక్షణ కార్యక్రమాలను చేపట్టాలి. వాతావరణ మార్పుల వల్ల కేవలం ప్రవహించే నదీ జలాలపైనే ఆధారపడటం ప్రమాదకరం. మన రాష్ట్ర 20-సూత్రాల కార్యక్రమంలో ఒక ముఖ్యమైన లోపం స్పష్టమైంది: అదే గ్రామాల్లో వేసవి నిల్వ చెరువులు లేకపోవడం. ఎండాకాలంలో నదుల్లో నీటి మట్టం తగ్గినప్పుడు, ఈ నిల్వ చెరువులు లేకపోతే గ్రామీణ ప్రాంతాలు పూర్తిగా ఎండిపోతాయి. కాబట్టి, ఈ వేసవి నిల్వ చెరువుల నిర్మాణం, వాటి పూడికతీత పనులను వేగవంతం చేయాలి. గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ బాధ్యతలను స్థానిక పంచాయతీలకు అప్పగిస్తూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం చాలా వ్యూహాత్మకమైనది. ఏదైనా వ్యవస్థ నిలబడాలంటే స్థానిక ప్రజల భాగస్వామ్యం అవసరం. దీనికి మద్దతుగా, డ్వాక్రా మహిళా స్వయం సహాయక సంఘాలను స్థానిక నీటి నాణ్యత పరీక్షల్లో భాగస్వాములను చేయాలి. గ్రామీణ మహిళల చేతికి నీటి పరీక్షా కిట్లు అందిస్తే, నీటి ద్వారా వచ్చే వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించవచ్చు. కోపెన్హాగన్ కన్సెన్సస్ సెంటర్ గణాంకాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర నీటి శుద్ధీకరణ, అవగాహన కార్యక్రమాలను అమలు చేయడానికి ఏడాదికి సుమారు 342 కోట్లు ఖర్చవుతుంది. కానీ దీనివల్ల వేలాది మంది ప్రాణాలు కాపాడటమే కాకుండా, ప్రతి సంవత్సరం 25 లక్షలకు పైగా వచ్చే విరేచనాల (డయేరియా) కేసులను అరికట్టవచ్చు. తాగునీటిపై పెట్టే పెట్టుబడి ప్రజారోగ్యానికి చేకూర్చే అతిపెద్ద లాభం. ప్రస్తుతం డిప్యూటీ సీఎం కె. పవన్ కళ్యాణ్ ఈ గ్రామీణ తాగునీటి ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అయితే, పర్యావరణ పరిరక్షణ, కఠినమైన చట్టాలు లేకుండా కేవలం పైప్‌లైన్లు వేసుకుంటూ పోతే, అది అడుగున రంధ్రం ఉన్న పాత్రలో నీరు పోయడంలాంటిదే అవుతుంది. ఆంధ్రప్రదేశ్ తాగునీటిని రక్షించడమంటే మన నదులను, భూగర్భ జలాలను ఒక పవిత్రమైన బాధ్యతగా భావించడం. ప్రభుత్వం పైపుల ఏర్పాటుతో పాటు నదీ పరివాహక ప్రాంతాల రక్షణ, కాలుష్య నియంత్రణ, స్థానిక నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి పెట్టాలి. అప్పుడే మన భావితరాలకు స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని అందించగలము.

# సామర్లకోటలో ఘరానా దొంగలు అరెస్ట్...రూ. 3.16 లక్షల సొత్తు రికవరీ





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** తాళాలు వేసిన గృహాలు, షెట్టర్లు మూసిన దుకాణాలను టార్గెట్గా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న రెండు ముఠాలను సామర్లకోట పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ. 3.16 లక్షలు విలువ గల సొత్తును రికవరీ చేశారు. ఈ మేరకు సామర్లకోట పోలీస్ స్టేషన్లో జరిగిన చోరీలపై పెద్దాపురం డిఎస్పి ఏ బాలగంగాధర్ తిలక్ శుక్రవారం రాత్రి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోట పట్టణం గాంధీనగరం ప్రాంతానికి చెందిన కొల్లూరి బాల సరస్వతి కుటుంబం ఈనెల 20వ తేదీన ఇంటికి తాళాలు వేసుకుని రాజమండ్రిలోని బంధువుల ఇంటికి వెళ్లారు. వారు తిరిగి 23వ తేదీన వారి గృహానికి వచ్చి చూడగా ఇంటికి ప్రధాన తలుపుల తాళాలు పగలగొట్టి, గదిలో ఉన్న ఇనుప బీరువాని పగులు కట్టి 2.1 గ్రాముల బరువు గల రూ. 86 వేలు విలువ చేసే వెండి ఆభరణాలు దొంగలు అపహరించగా కుటుంబీకులు చేసిన ఫిర్యాదు మేరకు సిసి టీవీ ఫుటేజీ ఆధారంగా కొవ్వూరు గ్రామానికి చెందిన గండేటి సాయి(21), సంగ శ్రీను(20) లను ముద్దాయిలుగా గుర్తించి సామర్లకోట జయలక్ష్మి థియేటర్ ప్రాంతంలో శుక్రవారం అరెస్టు చేసినట్టు డీఎస్పీ చెప్పారు. అలాగే ఈనెల ఎనిమిదో తేదీన సామర్లకోట మెహర్ కాంప్లెక్స్ సెంటర్లో ఉన్న టీవీఎస్ షోరూమ్‌లో యజమానులు భద్రపరిచిన రూ. 1.60 లక్షలు నగదుకు సంబంధించి, సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామంలో ఒక మొబైల్ షాప్‌లో దొంగలించిన రూ. 70 వేలు విలువ చేసే సెల్ఫోన్లో చోరీ కేసులోనూ కాకినాడ గాంధీనగర్ రమణయ్యపేటకు చెందిన సమాధుల విష్ణు (19) తో పాటు మరో ఇద్దరు మైనర్లను పోలీసులు సామర్లకోటలో అరెస్టు చేసినట్టు డీఎస్పీ వివరించారు. వారి నుంచి రూ. 1.60 లక్షలు నగదును, ఆరు సెల్ఫోన్లను రికవరీ చేసినట్టు ఆయన తెలిపారు. కాదా వీరిని తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు అప్పగిస్తున్నట్టు డిఎస్పి చెప్పారు.

**ఎల్ హెచ్ ఎం ఎస్ ను ఉపయోగించుకోవాలి :**

సామర్లకోట పట్టణ ప్రజలు ఏదైనా అవసరంపై ఇళ్లకు తాళాలు వేసుకుని బయటికి వెళ్లే సమయాల్లో ఎల్ హెచ్ ఎం ఎస్ కిట్టులను వారి ఇళ్ల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, ఇళ్లకు తాళాలు వేసుకొని వెళ్లే ప్రజలు పోలీసులను సంప్రదిస్తే వాటిని తామే అమరుస్తామన్నారు. ఎవరైనా దొంగతనాలకు ప్రయత్నిస్తే కుటుంబీకులతోపాటు, పోలీస్ స్టేషన్కు సంకేతాలు వస్తాయని, తద్వారా నేరాలు జరగకముందే అలాంటి దొంగలను పట్టుకునే అవ కాశం ఉంటుందన్నారు. అలాగే ఆయా కాలనీలో నివసించే ప్రజలు, వెసులుబాటు ఉన్న ప్రజలు వారి ఇళ్ల వద్ద, కాలనీ సెంటర్లలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఏదైనా చోరి జరిగితే రెండు మూడు రోజుల ఆలస్యంగానైనా దొంగలను పట్టుకుని అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

**అధికారులకు ఎస్పీ రివార్డులు :**

సామర్లకోటలో జరిగిన చోరీల రికవరీ విషయంలో అత్యంత వేగంగా పనిచేసే దొంగలను అరెస్టు చేయడంతో పాటు సొత్తును రికవరీ చేసిన పోలీస్ అధికారులు సిబ్బందికి జిల్లా ఎస్పీ బిందు మాధవ్ రివార్డులను ప్రకటించగా వాటిని డీఎస్పీ తిలక్ అందజేశారు. సిఐలు ఏ కృష్ణ భగవాన్, అంకబాబు, ఎస్సై రాజాలతో పాటు, క్రైమ్ సిబ్బందికి ఈ అవార్డులను అందజేసి అభినందించారు.

## మరిడమ్మ అమ్మవారికి విశేష పూజలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం గ్రామ దేవత అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం మరిడమ్మ అమ్మవారికి విశేష పూజలు చేపట్టారు. ఆలయ కార్య నిర్వహణాధికారిణి కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం నుంచి నిర్వహించిన పూజల్లో భాగంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, బంగారు, వెండి పుష్పములతో ఆసాదులు ప్రత్యేక పూజలు, వేదపారాయణదారులు పూజ, అర్చన కార్యక్రమములు నిర్వహించారు. ఈ పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం సిబ్బంది భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

## వర్గీకరణపై దేశవ్యాప్త రాజకీయ కుట్ర

### - రాక్స్ జాతీయ అధ్యక్షులు రత్నాకర్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** దళితులపై రాజకీయ కుట్ర చేస్తూ ఎస్సీ వర్గీకరణ పేరుతో అన్ని రాజకీయ పార్టీలు, మాల సామాజిక వర్గాన్ని కుట్రపూరితంగా టార్గెట్ చేసి తొక్కేస్తున్నాయని, దీనిపై మనమంతా ప్రజాస్వామ్యతంగా శాంతి యుతంగా నిరంతరం పోరాడాలని రాక్స్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఆర్ ఎస్ రత్నాకర్ పిలుపునిచ్చారు. సామర్లకోట లయన్స్ క్లబ్ భవనంలో శుక్రవారం ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మీడియా సమావేశాన్ని డా.రత్నాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై చట్టాలు చేశారు కదా అని చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలు భావిస్తూ అంతా అయిపోయింది ఇక చేయడానికి ఇక ఏమీ లేదు అని భ్రమ కలిగించి సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీమ్, ప్రజలు తలుచుకుంటే ఏదైనా జరుగుద్దని, మనం పోరాడితే పోయేదేమీ లేదని, ఎస్సీ వర్గీకరణ పేరుతో, 30 సంవత్సరాలుగా మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి విషం జిమ్మారన్నారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణకు వ్యతి రేకంగా చట్టం చేసే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వల్ల లబ్ధి పొందేది సుమారుగా వందలో ఇద్దరికి మాత్రమేనని, ఈ ఫలాలు దేశవ్యాప్తంగా ఉన్న 1108 ఎస్సీ కులాలకు సామాజిక న్యాయం పేరుతో మోడీ ఎలా పంచుతారని ప్రశ్నించారు. అలాగే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్‌లు ఎలా పంచుతారని ప్రశ్నిస్తూ మాల ఓటు బ్యాంక్‌ని వాడుకునే మేనమామ జగన్ రెడ్డి దీనిపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. కేవలం ఎంగిలి మెతుకుల రిజర్వేషన్‌లో నేతప్ప సామాజిక న్యాయం మిగతా విషయాల్లో అక్కర్లేదా అని రత్నాకర్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, నేతల హరిబాబు, నేతల శ్రీను, కూసి కొండబాబు బత్తుల రాంప్రసాద్, కాకర రవితేజ, లింగం శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# "ఆత్మస్తుతి - పరనిందలకే పరిమితమైన మహానాడు"

### - జగన్‌పై విమర్శలు తప్ప ప్రజా సమస్యలపై చర్చే లేదన్న జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు పూర్తిగా "ఆత్మస్తుతి, పరనింద"లకే పరిమితమైందని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె, మహానాడులో ప్రజలకు ఉపయోగపడే అంశాలపై చర్చ లేకుండా, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. రాజకీయ పార్టీ నిర్వహించే ప్లీనరీలు ప్రజా సంక్షేమం, పార్టీ సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని, కానీ టిడిపి మహానాడు మాత్రం చంద్రబాబు, లోకేష్, దేవాన్ష్ భజన కార్యక్రమంగా మారిపోయిందని విమర్శించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలను ఎందు కు నిలిపివేశారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారత విషయంలో మాజీ సీఎం జగన్ చిత్తశుద్ధితో వ్యవహరించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేసి చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. అదేవిధంగా చంద్రబాబు కూడా రాజ్యసభ, కేబినెట్ నియామకాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 6 లక్షలకుపైగా పింఛన్లను ఎందుకు తొలగించారో ప్రభుత్వం చెప్ప లేదని ఆరోపించారు. అలాగే 50 ఏళ్లు దాటిన బీసీలకు పింఛన్లు ఇస్తామన్న హామీ అమలు కాలేదన్నారు. "మెగా డీఎస్సీ" పేరుతో అర్హులైన యువతకు అన్యాయం జరిగిందని, దానిపై మహానాడులో ఎలాంటి చర్చ జరగకపోవడం విచారకరమన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ప్రభుత్వ వైఫల్యాలపై సమాధానం చెప్పకుండా, జగన్‌పై విమర్శలతోనే కాలక్షేపం చేశారని మండిపడ్డారు. రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు మరోసారి తీర్మానం ప్రవేశపెట్టడాన్ని ఆమె హాస్యాస్పదంగా అభివర్ణించారు. గతంలో ఎన్టీఆర్‌కు భారతరత్న రాకుండా అడ్డుకున్నవారే ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ఆయన పేరును ఉపయోగిస్తున్నారని విమర్శించారు. నందమూరి కుటుంబాన్ని పక్కనపెట్టి రాజకీయ లాభాల కోసం ప్రయత్నించడం చంద్రబాబు అసలు స్వరూపాన్ని బయటపెడుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన డిజిటల్ మహానాడు అట్టర్ ఫ్లాప్‌గా మారిందని, క్లస్టర్ స్థాయిలో సభా ప్రాంగణాలు వెలవెలబోయాయని అన్నారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు జగన్‌పై విమర్శలు, చంద్రబాబుపై పొగడ్తలతో కార్యక్రమాన్ని నడిపించారని నాగమణి ఆరోపించారు.

## కాంట్రాక్టు వ్యవస్థలో అన్యాయం జరుగుతోంది.. ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి. కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

# బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో బాల్క సుమన్ బలయ్యాడు

### - ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ తప్పులు చేసి, దాన్ని ప్రశ్నిస్తే జై తెలంగాణ అంటారు. ఫార్ములా రేస్ నిధుల దుర్వినియోగంపై విచారణకు వెళ్తూ కూడా కేటీఆర్ జై తెలంగాణ అంటారు. తప్పులు చేసి వాటిని గొప్పగా చెప్పుకోవడం బీఆర్ఎస్ నేతలకే చెల్లింది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగ సంఘాలు, చివరకు రైతులను కూడా రెచ్చగొట్టడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు. సుమన్‌తో మాట్లాడించింది ఎవరో పోలీస్ అధికారులు విచారణ చేయాలి.' అని అన్నారు.

# సింపుల్ లుక్‌లోనూ స్పెషల్‌గా.. మృణాల్ ఠాకూర్ స్టైల్ వైరల్!






తెలుగు ప్రేక్షకుల గుండెల్లో 'సీతారామం' సినిమాలో 'సీత'గా అలరించిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. సాంప్రదాయమైన కట్టుబొట్టుతో మన ఇంటి అమ్మాయిలా కనిపించిన ఈ బ్యూటీ, తాజాగా ముంబై వీధుల్లో అల్ట్రా మోడ్రన్ క్యాజువల్ లుక్‌లో దర్శనమిచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. అక్కడ తన ఫ్రెండ్స్‌ను కలిసి హగ్గలిచ్చి సాగనంపిన ఈ బ్యూటీ స్టైలిష్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ ఇంట్రెస్టింగ్ విశేషాలు చూద్దాం.. నాటితరం ఆడియన్స్‌కు జానకమ్మ అంటే అంజలీదేవి ఎలాగో.. నేటితరం యువతకు టాలీవుడ్ సీత అంటే వెంటనే గుర్తొచ్చే పేరు మృణాల్ ఠాకూర్. హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన 'సీతారామం' సినిమాలో సీతామహాలక్ష్మి పాత్రలో ఆమె నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ పాన్ ఇండియా సెలబ్రిటీగా మారి, కుర్రకారు క్రష్‌గా నిలిచింది. ముంబై వీధుల్లో మోడ్రన్ మ్యాజిక్: నిన్న మొన్నటివరకు లంగా ఓణీలు, శారీస్‌లో పద్ధతిగా కనిపించిన మృణాల్.. తాజాగా ముంబైలోని బాంద్రాలో సరికొత్త లుక్‌లో స్పాట్ అయింది. అడిడాస్ ఒరిజినల్స్‌కు చెందిన బ్లాక్ డెనిమ్ సెట్‌లో ఆమె మెరిసిపోయింది. ఇక చేతిలో పెద్ద హెడ్‌ఫోన్స్ పట్టుకుని, నడుచుకుంటూ వెళ్తుంటే అభిమానులు ఆమె స్టైల్‌కు ఫ్లాట్ అయిపోయారు. మృణాల్ వేసుకున్న ఈ డార్క్ డెనిమ్ అవుట్‌ఫిట్ చాలా స్పెషల్‌గా ఉంది. అడిడాస్ సిగ్నేచర్ త్రీ-స్ట్రైప్స్ డిజైన్‌తో ఉన్న 'అడికలర్ డెనిమ్ ట్రాక్ టాప్' మరియు దానికి మ్యాచింగ్‌గా ఉన్న 'అడికలర్ డెనిమ్ ఫైర్‌బర్డ్ షార్ట్స్' ఆమెకు పర్ఫెక్ట్ స్పోర్టీ అండ్ బోల్డ్ లుక్‌ను ఇచ్చాయి. సింపుల్‌గా ఉన్నా ఈ లుక్ చాలా కాస్ట్‌లీగా అనిపిస్తోంది. ఫ్రెండ్స్‌కు హగ్గలిచ్చి బైబై: ఈ క్యాజువల్ విజిట్‌లో మృణాల్ తన క్లోజ్ ఫ్రెండ్స్‌ను కలిసి కాసేపు సరదాగా ముచ్చటించింది. తిరుగు ప్రయాణంలో వారందరికీ ప్రేమగా హగ్గులు ఇస్తూ పంపించిన దృశ్యాలు అక్కడ ఉన్న కెమెరాలకు చిక్కాయి. ఎంత పెద్ద స్టార్ హీరోయిన్ అయినా తన స్నేహితులతో చాలా నార్మల్‌గా, క్లోజ్‌గా మూవ్ అయ్యే మృణాల్ పద్ధతిని ఫ్యాన్స్ మెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం మృణాల్ టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉంది. డేవిడ్ ధావన్ దర్శకత్వంలో వరుణ్ ధావన్, పూజా హెగ్డేలతో కలిసి ఆమె నటించిన సరికొత్త రొమాంటిక్ కామెడీ చిత్రం 'హై జవానీతో ఇష్క్ హోనా హై' జూన్ 5న థియేటర్లలోకి రాబోతోంది. ఇక ఈ సినిమాపై బాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్నాయి. ట్రెడిషనల్ క్యారెక్టర్‌తో సౌత్ ఇండియాను పడేసిన మృణాల్, ఇలాంటి మోడ్రన్ క్యాజువల్ లుక్స్‌తో నార్త్ ఇండియాను కూడా ఊపేస్తోంది. అటు సాంప్రదాయం, ఇటు మోడ్రన్ స్టైల్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ నేటితరం ఫ్యాషన్ ఐకాన్‌గా దూసుకుపోతున్న ఈ 'సీత'కు మున్ముందు మరిన్ని విజయాలు అందాలని ఆశిద్దాం.

# కాజల్ గ్లామర్ డోస్ డబుల్.. లేటెస్ట్ లుక్ చూసి ఫ్యాన్స్ మంత్రముగ్ధులు!



టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ పెళ్లి, బాబు పుట్టిన తర్వాత కాస్త హోమ్లీగా కనిపిస్తూ వచ్చింది. కానీ తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే! గ్లామర్ డోస్ పెంచి సరికొత్త బోహో-చిక్ లుక్‌లో నెటిజన్ల మైండ్ బ్లాక్ చేసింది. 'Le temps de l'amour' (ప్రేమ కాలం) అంటూ ఫ్రెంచ్ క్యాప్షన్‌తో కాజల్ వదిలిన ఈ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ హాట్ అప్‌డేట్స్ చూద్దాం.. తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో కాజల్ అగర్వాల్ ఎవరూ ఊహించని రేంజ్‌లో స్టైలిష్‌గా కనిపించింది. ఆమె వైట్ కలర్ స్లీవ్‌లెస్ క్రోచెట్ ఓపెన్-నిట్ హాల్టర్ టాప్ ధరించింది. జియోమెట్రిక్ డిజైన్‌తో ఉన్న ఈ టాప్‌కు మ్యాచింగ్‌గా లైట్-వాష్ డిస్ట్రెస్డ్ డెనిమ్ షార్ట్స్ వేసుకుంది. ఈ మోడ్రన్ సమ్మర్ లుక్‌లో కాజల్ అందాలు నెటిజన్లకు అస్సలు నిద్రపట్టనివ్వడం లేదు. ఒకప్పుడు టాలీవుడ్‌లో కాజల్ హవా ఏ రేంజ్‌లో ఉందో అందరికీ తెలిసిందే. టాప్ హీరోల సినిమా వస్తోందంటే ఫస్ట్ ఛాయిస్ కాజలే ఉండేది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే ముంబై బిజినెస్‌మెన్ గౌతమ్ కిచ్లూను పెళ్లాడి, ఆ తర్వాత బాబుకు జన్మనిచ్చింది. ఇక ఫ్యామిలీ కోసం కొంతకాలం సినిమాలకు బ్రేక్ ఇవ్వడంతో అమ్మడి స్పీడ్ కాస్త తగ్గింది. పెళ్లి తర్వాత మళ్లీ మునుపటి రేంజ్ ఆఫర్లు అందుకోవడం అంత ఈజీ కాలేదు. కానీ, టాలెంట్ ఉన్న బ్యూటీని లక్ ఎక్కువ కాలం దూరం పెట్టలేదు కదా! రీసెంట్‌గా కాజల్ ఖాతాలో కొన్ని భారీ ప్రాజెక్ట్స్ పడ్డాయి. ఇక బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా వస్తున్న 'రామాయణం' మూవీలో రావణాసురుడి భార్య 'మండోదరి' లాంటి పవర్ ఫుల్ పౌరాణిక పాత్రను కాజల్ దక్కించుకుంది. కేవలం బాలీవుడ్ మాత్రమే కాదు, టాలీవుడ్‌లోనూ క్రేజీ ఆఫర్ కొట్టేసింది. నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ సినిమాలో కాజల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక వీటితో పాటు సమాజంలో జరిగే ఫెర్టిలైజర్స్ స్కామ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న 'ది ఇండియా స్టోరీ' అనే సోషల్ థ్రిల్లర్‌లో కూడా లీడ్ రోల్ చేస్తోంది. ఒకపక్క పవర్‌ఫుల్ సినిమాలు చేస్తూనే, మరోపక్క ఇలాంటి హాట్ ఫోటోషూట్లతో తనేంటో నిరూపిస్తోంది కాజల్. పెళ్లై బాబు పుట్టినా తనలోని గ్లామర్ ఈసుమంతైనా తగ్గలేదని ఈ ఫోటోలతో ప్రూవ్ చేసింది. కెరీర్ పరంగా ఈ సెకండ్ ఇన్నింగ్స్ ప్రాజెక్టులు, ఈ రేంజ్ గ్లామర్ రచ్చ చందమామకు ఏ రేంజ్‌లో ప్లస్ అవుతాయో చూడాలి.

# సల్మాన్ నటుడవ్వడానికి ఈ సీనియర్ సాయం చేసాడట



బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ అజేయమైన బాక్సాఫీస్ రికార్డ్ గురించి తెలిసిందే. ఆయన క్రేజ్, ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. దశాబ్దాలుగా కోట్లాది మంది అభిమానుల హృదయాలను ఏల్తున్న సల్మాన్.. ఇండస్ట్రీలోకి తొలి అడుగు వేయడం వెనుక ఉన్న ఒక ఆసక్తికరమైన నిజాన్ని సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. సల్మాన్ ఖాన్ ఇంకా స్టార్ కాకముందు అతడి ఫోటోలను తన జేబులో పెట్టుకుని ముంబైలోని పలువురు నిర్మాతలు, దర్శకుల చుట్టూ స్వయంగా తిరిగానని జాకీ ష్రాఫ్ వెల్లడించారు. ఇండియా టుడేతో చిట్ చాట్‌లో జాకీ ష్రాఫ్ మాట్లాడుతూ..సల్లు బాబాకు (సల్మాన్) నేను మొదటి చిత్రమైన బీవీ హో తో ఐసీలో అవకాశం వచ్చేలా చేశాను, ఆ తర్వాత వచ్చిన మైనే ప్యార్ కియా స్టార్‌గా మార్చింది అని చెప్పారు. ఒక షూటింగ్ సెట్‌లో సల్మాన్ ఫోటోలను చూసి అతడు చాలా హ్యాండ్‌సమ్‌గా ఉన్నాడని భావించిన జాకీ.. ఆ ఫోటోలను దిగ్గజ దర్శకుడు సుభాష్ ఘాయ్ వద్దకు తీసుకెళ్లగా ఆయన నో చెప్పారట. ఆ తర్వాత కేసీ బొకాడియాను సంప్రదించగా అతడు తన బావమరిదికి చూపించమన్నారు. తద్వారా సల్మాన్‌కు తొలి అవకాశం దక్కిందని సల్మాన్ కోసం తాను ప్రతిచోటా ఫోటోలు పట్టుకుని తిరిగేవాడినని జాకీ ష్రాఫ్ గుర్తు చేసుకున్నారు. ఇక జాకీ ష్రాఫ్ వృత్తిపరమైన విషయానికి వస్తే.. జాతీయ అవార్డు గ్రహీత మనీష్ సైనీ దర్శకత్వం వహించిన ది గ్రేట్ గ్రాండ్ సూపర్‌హీరో చిత్రం మే 29న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఒక తాత-మనవళ్ల మధ్య ఉండే ఆత్మీయ బంధానికి ఏలియన్స్ అనే సరికొత్త థ్రిల్‌ను జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో జాకీ ష్రాఫ్ ఎంతో హార్ట్ టచింగ్‌గా ఉండే కొత్త తరహా పాత్రలో కనిపించగా.. ప్రతిక్ స్మితా పాటిల్, భాగ్యశ్రీ దాసాని, శరత్ సక్సేనా తదితరులు కీలక పాత్రలు పోషించారు. నాలుగు దశాబ్దాలుగా బాలీవుడ్‌లో కొనసాగుతున్న జాకీ ష్రాఫ్‌కు ఈ చిత్రం మరో వైవిధ్యమైన మైలురాయిగా నిలిచింది. మరోవైపు సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ తన తదుపరి చిత్రం మాతృభూమితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అపూర్వ లఖియా దర్శకత్వం వహించిన ఈ సినిమా కథాంశం ఆసక్తికరం. భారత్-చైనా సైనికుల దేశభక్తి .. వారి కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఒక వార్ డ్రామాగా ఈ చిత్రం రూపొందుతోంది. ఇటీవల ఈ సినిమా రఫ్ కట్‌ను వీక్షించిన ప్రముఖ దర్శకుడు సుభాష్ ఘాయ్ సోషల్ మీడియా వేదికగా సినిమాను ప్రశంసించారు. ఇదొక అద్భుతమైన ఎమోషనల్ వార్ డ్రామా అని.. ప్రతి ఒక్కరూ కచ్చితంగా చూడాల్సిన చిత్రమని చెప్తూ చిత్ర యూనిట్‌తో కలిసి దిగిన ఫోటోను ఆయన ఎక్స్‌లో షేర్ చేయగా అది కాస్తా క్షణాల్లో వైరల్‌గా మారింది.

# రాజ్ కపూర్ - అమితాబ్ బచ్చన్ లా చరణ్ -తారక్!



భారతీయ చలనచిత్ర పరిశ్రమ ప్రాంతీయ హద్దులను దాటి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటోంది. ముఖ్యంగా దక్షిణ భారత సినిమాలు, అందులోనూ తెలుగు చిత్రాలు ప్రపంచ వ్యాప్తంగా సృష్టిస్తున్న ఇంపాక్ట్ సాధారణమైనది కాదు. ఒకప్పుడు బాలీవుడ్ మాత్రమే విదేశాల్లో భారతీయ సినిమాకు ప్రతిరూపంగా నిలిచేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గ్లోబల్ ఆడియన్స్‌ను ఆకట్టుకోవడంలో టాలీవుడ్ సినిమాలు సరికొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తున్నాయి. ఈ మార్పును బాలీవుడ్ స్టార్ జాన్వీ కపూర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత అనుభవం పంచుకున్నారు. విదేశాల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఎయిర్‌పోర్ట్‌లో తనకు ఎదురైన ఓ ఆసక్తికర సంఘటనను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా భారతీయ సినిమాను గుర్తించడానికి సరికొత్త రెఫరెన్స్ పాయింట్ ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ సాధించిన ప్రపంచ స్థాయి విజయం.. అందులోని కథానాయకులు రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్‌ల నటన విదేశీయులపై ఎంతటి బలమైన ముద్ర వేసిందో? జాన్వీ అక్షరాలా అంగీకరించారు. విదేశీ విమానాశ్రయాల్లో అంతర్జాతీయ వేదికలపై భారతీయుల గురించి చర్చ జరిగినప్పుడు ఆర్ ఆర్ ఆర్ చిత్రం ..ఆ ఇద్దరు స్టార్స్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయని జాన్వీ తెలిపింది. ఒకప్పుడు భారతీయ సినిమా అంటే రాజ్ కపూర్, అమితాబ్ బచ్చన్, షారుఖ్‌ఖాన్‌ల పేర్లు మాత్రమే విదేశీయులకు గుర్తొచ్చేవి. కానీ నేడు నాటు నాటు పాట ఆస్కార్ గెలుచుకోవడం..అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద తెలుగు సినిమాలు రికార్డులు సృష్టించడంతో గ్లోబల్ ఆడియన్స్ చూపు సౌత్ సినిమా వైపు మళ్లిందన్నారు. రామ్ చరణ్-ఎన్టీఆర్‌లు గ్లోబల్ ఐకాన్స్‌గా ఎదగడం అనేది యావత్ భారతీయ సినీరంగానికి గర్వకారణంగా మారిందని జాన్వీ అభిప్రాయపడింది.

తాను ఏ దేశం వెళ్లినా తనతో కలిసి పని చేసిన వారి గురించి తెలిసిన వారు కనబడితే తప్పక అడుగుతారని.. ఒకప్పుడు ఇలాంటి చర్చ రాజ్ కపూర్-అమితాబచ్చన్‌ల గురించి జరిగేదని మామ్ శ్రీదేవి చెప్పేవారంది. మొత్తానికి ఆర్ఆర్ఆర్ చిత్రం బాక్సాఫీస్ రికార్డులను మాత్రమే తిరగరాయలేదు. ప్రపంచ పటంలో భారతీయ సినిమాకు ఓ కొత్త చిరునామాను అందించింది. రామ్ చరణ్- ఎన్టీఆర్‌ల క్రేజ్ ఒక ప్రాంతానికో? దేశానికో ? పరిమితం కాకుండా గ్లోబల్ రెఫరెన్స్‌గా మారడం టాలీవుడ్ సాధించిన చారిత్రాత్మక విజయం. ఈ గ్లోబల్ స్టార్‌డమ్ రాబోయే రోజుల్లో మరిన్ని పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లకు అంతర్జాతీయ వేదికను సులభతరం చేసే అవకాశం లేకపోలేదు.

# రికార్డులకు కేరాఫ్ 2026 "మహానాడు"


**- హైదరాబాద్ మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ పట్ల హర్షం - డీఎస్సీపై వైసీపీది అనవసర రాద్ధాంతం - జూన్ 1 నుంచి అమల్లోకి విశాఖ రైల్వే జోన్ - జూలైలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభం - విలేకర్ల సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్**




**గజపతినగరం, (విజయనగరం), (రాజధాని వార్తలు):** మహానాడులాంటి పెద్ద పండగలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మహానాడు విజయం సాధించిన సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. 1875 క్లస్టర్లలో వర్చువల్‌గా నిర్వహించిన ఈ మహానాడు ఎన్నో అద్భుతాలకు కేంద్రబిందువు అయయిందన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో, నియోజకవర్గంలో హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించిన మహానాడు విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. గజపతినగరం నియోజకవర్గంలో మహానాడు విజయవంతం చేసిన పార్టీ మండల అధ్యక్షులకు, క్లస్టర్ ఇంచార్జిలకు, వివిధ హోదాలలో ఉన్న చైర్మన్‌లకు, కార్యక్రమంలో పాల్గొన్న పసుపు సైన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహానాడు వేదికగా పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి నినాదంతో అనేక తీర్మానాలు చేయడం, మహిళలకు 33 % రిజర్వేషన్లు, వుమెన్ సేఫ్టీ, వుమెన్ ఎంపవర్‌మెంట్ అన్నీ టీడీపీలో మహిళా సాధికారితకు నిదర్శనం అన్నారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేయటం పట్ల మంత్రి కొండపల్లి హర్షం వ్యక్తం చేశారు. గరివిడి ఫ్యాక్టరీని ఎవరు టేకోవర్ చేసినా... ఫ్యాక్టరీ కొనసాగించేందుకు కృషి చేస్తున్నామని, జూన్ 1 నుంచి విశాఖ రైల్వే జోన్ అమల్లోకి వస్తోందని తెలిపారు. జోన్ కోసం అవిశ్రాంత కృషి చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జోన్ ఇచ్చి ఏపీ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 30 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ యాక్సెస్ రోడ్స్, రైతుల సమస్యలు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో నిరుద్యోగిత తగ్గించాలంటే పరిశ్రమలు జిల్లాకు రావాలనీ, భూసేకరణ విషయంలో రైతులను ఒప్పించాలనీ, వారికి భరోసా కల్పించడంతో పాటు నష్టపోకుండా పరిహారం ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ రోజు హైదరాబాద్ మహానగరంగా అభివృద్ధి చెందడానికి నాటి చంద్రబాబు ముందుచూపు కారణమని, రైతులను ఒప్పించి భూసేకరణ చేయడమే ఎంతో కీలకం అని, రైతులకు కష్టం లేకుండా భూసేకరణ చేసేలానే ముందుకు వెళతామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో 19 ఎంఎస్ఎంఈ పార్కుల్లో 800 కంపెనీల పనులు ప్రారంభమయ్యాయి. మరో 81 పార్కుల పనులు మరో 3 నెలల్లో పూర్తవుతాయి. మొన్న ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్‌లో మరో 38 పనుల శంకుస్థాపన కూడా సీఎం చేశారు. జిల్లా కేంద్రం విజయనగరంలోనూ ఎంఎస్ఎంఈ పార్కు కేటాయించడం జరిగిందన్నారు. పెద్ద పరిశ్రమల్లో కోటి రూపాయల పెట్టుబడి పెడితే ఒక్కరికే ఉద్యోగం వస్తుందని, ఎంఎస్ఎంఈలో అదే కోటికి 10 మందికి పైగా స్థానికులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఎంస్ఎంఈ పార్కుల్లో ఇండస్ట్రీలు వచ్చేలా స్థానిక ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారని, ప్రతిపక్షం 200 కేసులు వేసినా విజయవంతంగా 16 వేలమందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రూప్ 1 పేపర్ల వాల్యూషన్ ప్రైవేటు రిసార్ట్స్‌లో చేసింది వైసీపీ ప్రభుత్వమేనని, ఇది ఎంత వరకు సమంజసమో ఆ పార్టీ నేతలే ఆలోచించుకోవాలన్నారు. అంగన్వాడీల విషయంలో ఐసీడీఎస్ అధికారుల చర్యలపై నా పాత్ర లేదనీ, తప్పు చేసిన వారి విషయంలో కలెక్టర్ చర్యలు తీసుకున్నారని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు.

# దివ్యాంగుడి బాధ విన్న కలెక్టర్

**- కుర్చీ దిగి నేలపై కూర్చొని వినతి స్వీకరించిన కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి**



**విజయనగరం, (రాజధాని వార్తలు):** సంతకవిటి మండలం జావాం గ్రామానికి చెందిన దివ్యాంగుడు సూర్యనారాయణ తన జీవనోపాధి, రవాణా సౌకర్యం కోసం మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుతూ ప్రత్యేకంగా స్పందించారు. ఫిర్యాదుదారుడు నేలపై కూర్చొని తన సమస్యను వివరిస్తుండటాన్ని గమనించిన కలెక్టర్, తన కుర్చీని వదిలి ఆయన పక్కనే నేలపై కూర్చొని వినతిని స్వీకరించారు. సూర్యనారాయణ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు, రవాణా సమస్యలను ఎంతో ఓర్పుతో అడిగి తెలుసుకున్నారు. వినతిలోని అంశాలను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల మేరకు మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనం మంజూరు విషయాన్ని ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అధికార పదవికి మించి ఒక మనిషిగా స్పందించిన కలెక్టర్ వ్యవహారశైలి అక్కడున్న వారందరినీ కదిలించింది. ప్రజల సమస్యలను కేవలం ఫైళ్లుగా కాకుండా, వారి జీవితాలకు సంబంధించిన అంశాలుగా భావించి సానుభూతితో స్పందించడం ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. కలెక్టర్ చూపిన ఈ మానవీయ దృశ్యం ప్రజా సేవలో మానవత్వానికి అద్దం పట్టిందని స్థానికులు ప్రశంసించారు.

# పాత 1- బి ప్రకారం కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**- మంత్రి "కొండపల్లి"కి విన్నవించుకున్న రైతులు - సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు మంత్రి కొండపల్లి సూచన**



**బొండపల్లి, (గజపతినగరం), (రాజధాని వార్తలు):** మండల పరి షత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం చూపని మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రెవిన్యూలో నెలకొన్న రీ – సర్వే డేటాను పరిశీలించి పాత 1– బి ప్రకారం కొత్తగా పాస్ పుస్తకాలు ఇవ్వాలని పలువురు రైతులు విన్నవించగా, సమస్య పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో రైతు సోదరులు ఎటువంటి ఇబ్బంది పడకుండా పాస్ పుస్తకాలు అందించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెవెన్యూ అధికారులకు చెప్పారు. మండల ప్రజలు మామూలు రోజులలో పరిష్కారం కానీ సమస్యలను, ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసి అధికారుల వద్ద నుండి రసీదు పొందినట్లయితే తప్పనిసరిగా సమస్య పరిష్కారానికి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, కనుక ప్రతి ఒక్కరు పిజిఆర్ఎస్‌ను వినియోగించుకోవాలని మంత్రి ప్రజలకు తెలియజేశారు.

# పింఛన్ల పంపిణీలో సానుకూల ప్రజాభిప్రాయం మరింత పెంచాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశం**





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని మరింత పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వ హించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లా డుతూ, పింఛన్ల పంపిణీలో ఎలాంటి జాప్యానికి తావుండకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిర్దేశిత సమయంలోగా పింఛన్ సొమ్ము అందేలా చూడాలని స్పష్టం చేశారు. జిల్లాలో పింఛన్ల పంపిణీ ప్రక్రియ ప్రతినెలా సజావుగా, సంతృప్తికరంగానే జరుగుతున్నప్పటికీ, సానుకూల ప్రజాభిప్రాయం విషయంలో మన జిల్లా వెనుకబడి ఉందని అన్నారు.

ముఖ్యంగా లబ్ధిదారుల్లో అవగాహన లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఐవీఆర్ఎస్ సర్వే పట్ల, అడిగే ప్రశ్నల పట్లా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందించే ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని, వారి సమస్య లను ఓపికతో విని పరిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ పంపిణీ ప్రక్రియపై ప్రజల నుంచి వచ్చే స్పందన, ప్రజాభిప్రాయం చాలా కీలకమని, క్షేత్రస్థాయిలో పంపిణీ శాతాన్ని పెంచడమే కాకుండా లబ్ధిదారుల్లో పూర్తి సంతృప్తిని తీసుకు రావడమే ధ్యేయంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాస పాణి, పలువురు జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, క్షేత్ర స్థాయిలో పింఛన్ల పంపిణీ ప్రక్రియలో పాల్గొనే సచివాలయ సిబ్బంది వర్చువల్‌గా పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం చూపాలి

**- అధికారులపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆగ్రహం**







**బొండపల్లి, (గజపతినగరం), (రాజధాని వార్తలు):** సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం చూపాలని అధికారులపై మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య వారధిలా అధికార గణం ఉండాలని సూచించారు. ప్రజా దర్బార్లో 54 అర్జీలు అందాయని, ముఖ్యంగా విద్యుత్ లో – వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు అర్జీలు ఇచ్చారన్నారు. దీనిపై మంత్రి స్పందించి ఇప్పటికే లో వోల్టేజ్ సమస్య ఉన్న ప్రదేశాలను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అంబటివలస స్మశానానికి ఆక్రమణలు తొలగించి 24 గంటల లోపల దారి ఇప్పించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రెవిన్యూలో నెలకొన్న రీ సర్వే డేటాను పరిశీలించి పాత వన్ బి ప్రకారం కొత్తగా పాస్ పుస్తకాలు ఇవ్వాలని పలువురు రైతులు విన్నవించగా సమస్య పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. మండల ప్రజలు మామూలు రోజులలో పరిష్కారం కానీ సమస్యలను, ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసి అధికారుల వద్ద నుండి రసీదు పొందినట్లయితే తప్పనిసరిగా సమస్య పరిష్కారానికి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, కనుక ప్రతి ఒక్కరు పి జి ఆర్ ఎస్‌ను వినియోగించుకోవాలని మంత్రి తెలియజేశారు. కార్యక్రమా నికి ముందు స్వచ్ఛ రథాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ డి. రాజేశ్వరరావు, ఎంపీడీవో ఏ రఘుపతిరావు, సీ.ఐ ఎస్.సన్యాసినాయుడు, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, సొసైటీ చైర్మన్ బి.బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పానగల్ గంగమ్మ ఆలయంలో కొత్త త్రిశూలం ప్రతిష్టాపన



**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ గ్రామంలో వెలసిన గంగమ్మ ఆలయంలోని పాత త్రిశూలం శిథిలావస్థకు చేరింది.

దీంతో పాత త్రిశూలంను పానగల్ గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు తొలగించి కొత్త త్రిశూలం ప్రతిష్ట చేయాలని ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. అందువల్ల అమ్మవారి త్రిశూల ప్రతిష్టపనా కార్యక్రమం ఈ నెల 29వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలకు పానగల్ గంగమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్ర వాడ ప్రవీణ్, ముని శేఖర్, ఢిల్లీకుమార్, పానగల్ ప్రజలు, గంగమ్మ అమ్మవారి భక్తులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందారు.

# రైతులపై భారం మోపిన కూటమి ప్రభుత్వం

## - డీజిల్, పెట్రోల్ మోత.. ఎరువుల ధరల భారం - కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో అప్పుల ఊబిలో అన్నదాతలు



**కోవూరు, (రాజధాని వార్తలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతోనే అన్నదాతలకు అనేక ఇక్కట్లకు గురి కావాల్సి వస్తుందని వైసీపీ రైతు విభాగం నేతలు ఆరోపించారు. కోవూరులోని శుక్రవారం వైసీపీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్లో వైసీపీ నేతలు మాట్లాడారు. దేశములో ధాన్యం పండిస్తున్నరైతులు అధిక ధరలతో ఇక్కట్లుకు గురి అవుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు చోద్యం చూస్తుందని అన్నారు. అన్నం పెడుతున్న రైతు బతికే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుతం రాష్ట్రంలోని రైతుల నోట వినిపిస్తున్న మాట ఇదే. ఒకవైపు కేంద్ర ప్రభుత్వ విధానాలు, మరోవైపు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ నిర్ణయాలతో రైతులపై భారాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని పలు రైతు సంఘాలు మండిపడుతున్నాయిని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతుండగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరలు అదుపు తప్పి పెరుగుతున్నాయి. దీంతో వ్యవసాయం చేయాలంటేనే రైతులుమక్కువ చూపడం లేదని రైతు విభాగం జిల్లా అధ్యక్షులు శివుని నరసింహ రెడ్డి విమర్శలు చేసారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పట్టించు కోకుండా ఉందని అన్నారు. రైతులకు అండగా ఉంటామని చెప్పి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సమస్యలను పూర్తిగా గాలి కొదిలేశారని వైసీపీ నేతలు ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం రైతుల నడ్డి విరుస్తోందని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

**ఇంధన ధరలతో రైతుపై మోత**

వ్యవసాయం మొత్తం డీజిల్‌పైనే ఆధారపడుతోంది. ట్రాక్టర్ దుక్కి దున్నాలన్నా, బోర్లు నడపాలన్నా, పంట కోత యంత్రాలు ఉపయోగించాలన్నా, ధాన్యం మార్కెట్‌కు తరలించాలన్నా డీజిల్ తప్పదు. కానీ కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలు తగ్గించకుండా ఇంధన ధరలను నియంత్రించడంలోప్రభుత్వం విఫలమైందని అన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ భారాన్ని తగ్గించకపోవడంతో రైతులకు రెట్టింపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తమవుతోందన్నారు. ఆనాడు ఎకరాకు అయ్యే సాగు ఖర్చు ఈనాడు రెట్టింపు అయ్యిందని రైతులు చెబుతున్నారు. ట్రాక్టర్ అద్దె గంటకు భారీగా పెరిగింది. వరి నాట్లు, దుక్కి, కోత, రవాణా అన్నీ కలిపి రైతుకు భారీ పెట్టుబడిగా మారాయి. పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు.

**ఎరువులు, పురుగుమందుల ధరలపై నియంత్రణ ఎక్కడ?**

రైతుల అవసరాలకు కీలకమైన డీఏపీ, యూరియా, పొటాష్, సూక్ష్మపోషకాలు, పురుగుమందుల ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తున్నామని చెబుతున్నా.. మార్కెట్లో రైతులకు మాత్రం అధిక ధరలకే ఎరువులు లభిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో బ్లాక్ మార్కెట్ కూడా పెరిగిందని రైతులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లేక మార్కెట్లో ప్రైవేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతున్నారని అంటున్నారు.

**నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం**

ఇంధన ధరలు పెరగడంతో దాని ప్రభావం ప్రతి వస్తువుపై పడుతోంది. కూరగాయలు, బియ్యం, పాలు, పండ్లు, సరుకుల రవాణా ఖర్చులు పెరిగి మార్కెట్లో ధరలు మండిపోతున్నాయి. సామాన్య ప్రజలు కూడా నిత్యావసరాలు కొనలేని పరిస్థితి నెలకొంది. ఆటో ఛార్జీలు పెరిగాయి. వ్యవసాయ కూలీలకు పనులు తగ్గుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సంక్షోభం పెరుగుతోందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వ్యవసాయం బలహీనపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం కుప్పకూలే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**రైతు సంక్షేమం మాటలకే పరిమితమా?**

కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించినా.. భూమిపై పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని రైతు సంఘాలు అంటున్నాయి. కనీస మద్దతు ధరలపై స్పష్టత లేకపోవడం, పంట కొనుగోళ్లలో ఆలస్యం, ఎరువుల ధరల పెరుగుదల రైతులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాయని చెబుతున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా రైతుల సమస్యలపై సరైన దృష్టి పెట్టడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతు భరోసా, ఉచిత పంట బీమా, సబ్సిడీ పథకాల అమలులో స్పష్టత లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో రైతుల్లో అసంతృప్తి పెరుగుతోంది.

**అప్పుల ఊబిలో చిన్న రైతులు**

సాగు ఖర్చులు పెరగడంతో చిన్న, సన్నకారు రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. ప్రైవేట్ అప్పులు చేసి సాగు చేస్తున్న రైతులు పంట విఫలమైతే కోలుకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వకపోవడం, పాత బకాయిల ఒత్తిడి పెరగడంతో అనేక కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నాయి. కొన్ని గ్రామాల్లో రైతులు వ్యవసాయం మానేసి కూలి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. "వ్యవసాయం చేస్తే నష్టమే తప్ప లాభం లేదు" అన్న భావన యువ రైతుల్లో పెరుగుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**రైతు సంఘాల డిమాండ్లు**

పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి,
వ్యవసాయ డీజిల్‌పై ప్రత్యేక సబ్సిడీ ఇవ్వాలి, ఎరువులు, పురుగు మందుల ధరలను నియంత్రించాలి, రైతులకు గిట్టుబాటు ధర హామీ ఇవ్వాలి, వ్యవసాయ యంత్రాల అద్దెపై రాయితీలు కల్పించాలి, రైతు రుణాలను పునర్వ్యవస్థీకరించాలి, సాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి.

**"రైతు బతికితేనే దేశం బతుకుతుంది"**

ప్రస్తుతం రైతు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం వ్యవసాయ రంగానికే పరిమితం కావని, దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రైతును ఆదుకునే దిశగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే అవకాశం ఉందని అంటున్నారు.రైతు బతికితేనే దేశం బతుకుతుంది.. కానీ ఇప్పుడు రైతు బతుకే ప్రశ్నార్థకంగా మారింది" అంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కోవూరు మండలం అధ్యక్షులు, అత్తి పల్లి అనూప్ రెడ్డి, వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు నరసింహ రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పచ్చి పాల రాధాకృష్ణ రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ నేత కవర గిరి ప్రసాద్,జొన్నవాడ మాజీ చైర్మెన్ మవులూరు శ్రీనివాసులు రెడ్డి, పి ఏ సి ఎస్ మాజీ చైర్మెన్ రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, పాటూరు ఎంపీటీసీ విజయ సేనారెడ్డి స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు సృష్టించిన పావురాలు..గుర్తింపు రింగులతో ప్రత్యేకత

## - మే నుంచి జూన్ వరకు జోరుగా టోర్నమెంట్లు











**కోవూరు, (రాజధాని వార్తలు):** పడుగుపాడులో సాదా పందెం పావురాల పెంపకానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చారు నెల్లూరు జిల్లా స్థాయి పోటీల్లో రెండో స్థానం దక్కించుకున్న ఏలీషా బాబు పావురాలు. ఆనాడు గ్రామాల్లో వినోదంగా సాగిన పావురాల పెంపకం..నాడు క్రమశిక్షణ, శిక్షణ, పోటీ తత్వం కలగలిపిన ప్రత్యేక క్రీడగా రూపాంతరం చెందుతోంది. నెల్లూరు జిల్లా కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో ప్రస్తుతం సాదా పందెం పావురాల పెంపకం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది, పడుగుపాడు గ్రామానికి చెందిన దాసరి ఏలీషా బాబు తన దైనశైలిలో ప్రత్యేక శిక్షణతో పావురాలను తీర్చిదిద్దుతూ జిల్లా స్థాయిలో గుర్తింపు వచ్చే విదంగా కృషి చేసారు. పక్షులకు బాషా, ప్రేమ, అభిరుచులు అన్నీ పట్టుదల, నిత్య శిక్షణతో పావురాలను ఎలిషా పెంచారు. ఇటీవల జరిగిన పోటీల్లో రికార్డు స్థాయి ప్రదర్శన కనబరిచాయి. పడుగుపాడు గ్రామంలో పావురాల పందేలు ఇప్పుడు యువతను ఆకట్టుకుంటున్నాయి. మే నెల ప్రారంభం నుంచి జూన్ వరకు వివిధ ప్రాంతాల్లో పావురాల టోర్నమెంట్లు నిర్వహిస్తుండటంతో పోటీదారులు తమ పావురాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సాధారణ పావురాలతో పోలిస్తే పందెం పావురాలు శక్తి, దిశా జ్ఞానం, గాలిలో నిలబడే సామర్థ్యం, తిరిగి గూడికి చేరే నైపుణ్యం వంటి ప్రత్యేక లక్షణాలను కలిగి, మానవునికి ఉంటే పరిజ్ఞానం పావులరాలకు వచ్చే విదంగా శిక్షణ ఇస్తున్నారు గంటల కొద్దీ ఆకాశంలో విహారం పోటీల్లో పాల్గొనే పావురాలను ఒకేసారి ఆకాశంలోకి వదులుతారు. అవి ఎంతసేపు గాల్లో తిరుగుతూ తిరిగి తమ గూడికి చేరుకున్నాయనే అంశం ఆధారంగా విజేతలను నిర్ణయిస్తారు. వేగంగా ప్రయాణించడం మాత్రమే కాకుండా గాల్లో ఎక్కువసేపు ఉండగలగడం కూడా ముఖ్య ప్రమాణంగా పరిగణిస్తారు.ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో నాలుగు ప్రాంతాలకు చెందిన పోటీదారులు పాల్గొన్నారు. ఒక్కో పోటీదారు 11 సాదా పందెం పావురాలను ఆకాశంలోకి వదిలారు. ఇందులో పడుగుపాడుకు చెందిన దాసరి ఏలీషా బాబు పావురాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచాయి. ఆయనకు చెందిన పావురాలు సమిష్టిగా 56 గంటల 54 నిమిషాల పాటు ఆకాశంలో విహరిస్తూ అందరి దృష్టిని ఆకర్షించాయి. చివరకు అవి ఎక్కడి నుంచి ఎగిరాయో అదే ప్రదేశానికి తిరిగి చేరుకోవడంతో నిర్వాహకులు వాటి ప్రతిభను ప్రశంసించారు. ఈ ప్రదర్శనతో ఏలీషా బాబు పావురాలు జిల్లా స్థాయిలో రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

**గుర్తింపు రింగులతో ప్రత్యేకత**

పోటీల్లో పాల్గొనే ప్రతి పావురానికి ప్రత్యేక గుర్తింపు రింగులు అమర్చుతారు. వాటి ఆధారంగా యజమాని వివరాలు, జాతి, పోటీలో పాల్గొన్న సమయం తదితర వివరాలను నమోదు చేస్తారు. ఈ రింగుల ద్వారానే పావురాలను గుర్తించి ఫలితాలను ప్రకటిస్తారు. పక్షుల భద్రతకు కూడా ఇవి ఉపయోగపడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

**విశ్వాసానికి ప్రతీకఅని చెప్పవచ్చు**

పావురాల పెంపకం కేవలం వినోదం మాత్రమే కాదని, మనిషి మరియు పక్షుల మధ్య ఉండే విశ్వాసానికి ఇది నిదర్శనమని దాసరి ఏలీషా బాబు తెలిపారు. చిన్నప్పటి నుంచి పావురాలంటే తనకు ఆసక్తి ఉందని, వాటికి ప్రత్యేక ఆహారం, శిక్షణ, సమయ పాలన పాటించడం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వాటిని శిక్షణకు పంపుతూ ప్రత్యేకంగా సంరక్షిస్తున్నట్లు వివరించారు.

**పరిసర గ్రామాలకు ఆదర్శం**

పడుగుపాడు గ్రామంలో పావురాల పందేలు ఇప్పుడు ప్రత్యేక సంస్కృతిగా మారుతున్నాయి. పరిసర ప్రాంతాల యువత కూడా ఈ క్రీడపై ఆసక్తి చూపుతున్నారు. పక్షుల సంరక్షణతో పాటు క్రమశిక్షణ, సహనం, శ్రద్ధ పెంపొందుతాయని పెద్దలు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ వినోదాలకు కొత్త ఊపు తీసుకొస్తున్న ఈ పావురాల పోటీలు ప్రస్తుతం అందరి దృష్టి పావురాలపై ఆకర్షిస్తున్నాయని చర్చలు జరుగుతుంది. ఏది ఏమైనా దాసరి ఎలీషా కృషి ఎనలేనిదని ప్రజలు ప్రశంసించారు.

# పాఠశాలలను నెట్ జీరో దిశగా తీర్చిదిద్దాలి

## - పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం

## పెరగాలి : అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** నెట్ జీరో హెల్తీ క్యాంపస్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ సభ్యులు మరియు హార్ట్‌ఫుల్‌నెస్ వాలంటీర్లతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ మరియు సామాజిక సంక్షేమ పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన, హరిత కార్యక్రమాల అమలుపై కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో గుంతల తవ్వకం కార్యక్రమాన్ని నిర్వహించి, విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమ పురోగతి, ప్రాజెక్ట్ నవీకరణలు మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. పాఠశాలల కార్యకలా పాల వల్ల ఉత్పత్తి అవుతున్న కార్బన్ ఉద్గారాలను లెక్కించి, వాటిని తగ్గించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్స్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ప్రతినిధులు పాఠశాలలను నెట్ జీరో దిశగా తీసుకెళ్లేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టరుకు సమర్పించారు. జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ, స్థానిక సమాజాలు మరియు ఇతర భాగస్వాములతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఫారెస్ట్స్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ఫౌండేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్, శర్వానంద్, వాలంటీర్లు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం : కోన శశిధర్




**అమరావతి, (రాజధాని వార్తలు):** డీఎస్సీ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ నియామక ప్రక్రియకు రాష్ట్రవ్యాప్తంగా 3.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని శశిధర్ తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై 226 కేసులు దాఖలైనప్పటికీ, కేవలం 148 రోజుల్లోనే నియామకాలను పూర్తి చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. 154 టీసీఎస్ అయాన్ కేంద్రాల్లో విజయవంతంగా పరీక్షలను నిర్వహించినట్లు కోన శశిధర్ తెలిపారు. డీఎస్సీ ప్రశ్నాపత్రాన్ని ఎవరూ మానిప్యులేట్ చేయలేరని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి పరీక్ష నిర్వహణ వరకు పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాలను పాటించినట్లు వివరించారు. ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను యాక్సెస్ చేసే అవకాశం కేవలం ఇద్దరు సీనియర్ అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. క్వశ్చన్ బ్యాంక్ పాస్‌వర్డ్‌లు ప్రతిరోజూ మారుతూ ఉండటంతో భద్రత మరింత కఠినంగా ఉంటుందని చెప్పారు. ఆ ఇద్దరు అధికారులు మాత్రమే టీసీఎస్ సిస్టంలో ప్రశ్నలను అప్‌లోడ్ చేస్తారని, పరీక్ష రోజు ప్రశ్నాపత్రం జంబుల్డ్ రూపంలో అభ్యర్థులకు అందుతుందని పేర్కొన్నారు. ప్రశ్నలు ఎన్‌క్రిప్ట్ చేయబడిన విధంగా ఉంటాయని, వాటిని డీకోడ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక పరీక్షలు ఇదే విధానంలో నిర్వహిస్తున్నట్లు కోన శశిధర్ తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానంలో మాన్యువల్ జోక్యం చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. ఏపీ హైకోర్టు సహా అనేక సంస్థల పరీక్షలు కూడా ఇదే విధానంలో నిర్వహిస్తారని వివరించారు. ఇజూ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, కఠినమైన భద్రతా ప్రోటోకాల్ అమల్లో ఉన్నాయని, ఎక్కడా విధాన ఉల్లంఘనలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఫలితాల ప్రకటన ప్రక్రియలోనూ పారదర్శకత పాటించినట్లు తెలిపారు. డ్రాఫ్ట్ కీ విడుదల చేసిన తర్వాత అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, ఫైనల్ కీని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అన్ని జిల్లాల స్కోర్లను 11వ తేదీన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడించారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎస్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# జూన్ 1న కాకినాడ జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన : చామవరంలో భారీ ఏర్పాట్లు

**- తుని నియోజకవర్గంలో పర్యటించనున్న సీఎం: ప్రజావేదిక ద్వారా ప్రజలతో నేరుగా మమేకం - ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సిద్ధం: తునిలో పండుగ వాతావరణం**

**- భద్రత, సౌకర్యాలపై అధికారులతో సమీక్షించిన ఎంపీ సానా సతీష్ బాబు**



**విజయవాడ/ కాకినాడ, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల జూన్ 1వ తేదీన కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో తుని మండలం చామవరం గ్రామంలో సీఎం పర్యటన కోసం యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది.

**ప్రత్యేక ఆకర్షణగా 'ప్రజావేదిక'**

ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగనున్న ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా, చామవరం గ్రామంలో ఏర్పాటు చేయనున్న 'ప్రజావేదిక' ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీఎం ప్రత్యేక సమయాన్ని కేటాయించనున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనుండటంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్‌తో కలిసి శనివారం చామవరం గ్రామంలో పర్యటించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక నిర్మాణం, భారీ బహిరంగ సభకు వచ్చే ప్రజల కోసం కనీస సౌకర్యాలు (నీరు, నీడ, పార్కింగ్) యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా, పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పీని కోరారు. ముఖ్యమంత్రి రాకతో తుని నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. సీఎం పర్యటనలో భాగంగా పార్టీ క్యాడర్‌తో ప్రత్యేక సమావేశం కూడా ఉండటంతో, నియోజకవర్గంలోని ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీ స్థాయిలో తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు. పర్యటనను విజయవంతం చేసే బాధ్యతను పార్టీ స్థానిక నాయకత్వం భుజాన వేసుకుంది. ఈ పర్యవేక్షణలో ఇంచార్జ్ ఎస్పీ రాహుల్ మీనా, జేసీ అపూర్వ భరత్, పెద్దాపురం ఆర్డీవో, డీఎస్పీ తిలక్, ఎస్‌బీ డీఎస్పీ సత్యనారాయణ, ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఈశ్వరుడు తదితర రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ నాయకులు మోతుకూరి వెంకటేష్, మండల పాక్స్ అధ్యక్షుడు పోలిశెట్టి రామలింగేశ్వరరావు జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరప మండలంలో వడగండ్ల వాన


**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలంలో శుక్రవారం ఉదయం వడగండ్ల వాన కురిసి ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. తుఫాను ప్రభావంతో మండలంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురియగా, కరప, కొరుపల్లి మొదలగు గ్రామాల్లో వడగండ్ల వాన పడింది. చాలాకాలం తర్వాత వడగండ్ల వాన పడటంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. రోహిణి కార్తె ప్రభావంతో ఒకవైపు ఎండల తీవ్రత కొనసాగుతుండగా, మరో వైపు అప్పుడప్పుడూ కురుస్తున్న వర్షాలు కొంత ఉపశమనం కలిగిస్తున్నాయి.

అయినప్పటికీ వేసవి తాపం పూర్తిగా తగ్గకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఇలాంటి అడపా దడపా వర్షాలు కురవడం వల్ల వాతావరణం చల్లబడటంతో పాటు భూమి నుంచి వెలువడే వేడి కూడా తగ్గే అవకాశం ఉం దని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.




**సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం...హాజరైన పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ సాయి ప్రసాద్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ, సీఆర్డీఏ, ఇతర శాఖల ఉన్నతాధికారులు... రాజధాని అమరావతిలో నిర్మాణాలు, ఇతర ప్రతిపాదనలపై సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో చర్చ**

# మే 31 నుంచి ధవళేశ్వరం కాలువలకు నీటి విడుదల: మంత్రి కందుల దుర్గేష్




**తూర్పుగోదావరి జిల్లా, (రాజధాని వార్తలు):** నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశల వారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ. 100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan